**Eenadu**

# ఎన్టీఆర్ విద్యోన్నతి పరీక్షకు 8,206 మంది హాజరు

కాకినాడ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ విద్యోన్నతి పరీక్ష ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 21 కేంద్రాల్లో నిర్వహించినట్లు కన్వీనర్ శ్రీనివాసకుమార్ తెలిపారు. ఎస్సీలు 700, ఎస్టీలు 300 కలిపి మొత్తం 1000 మందికి సివిల్ సర్వీస్‌లో శిక్షణ ఇచ్చేందుకు నిర్వహించిన ఈ ఎంపిక పరీక్షకు 12 వేల మంది దరఖాస్తు చేసుకోగా 8,206 మంది హాజరయ్యారన్నారు. పరీక్ష ఫలితాలను సెప్టెంబరు 5, 6 తేదీల్లో వెల్లడిస్తామన్నారు.